**Eenadu**

# గ్రూప్స్ పరీక్షలపై జీవో 50ని ఉపసంహరించుకోవాలి

- **ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి**

ఈనాడు, హైదరాబాద్: గ్రూప్- 1, 2, 3, 4 సర్వీసుల పరీక్షల నిర్వహణకు సంబంధించి జారీచేసిన జీవో నం.50ని ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 వేల మంది అభ్యర్థులకు ఒక రకమైన పరీక్షపత్రం చొప్పున వేర్వేరు తేదీల్లో పరీక్షలు నిర్వహించాలని జీవో 50లో పేర్కొన్నారని, ఈ విధానం దేశంలో ఎక్కడా లేదని కృష్ణయ్య ఆక్షేపించారు.

**ఖాళీల భర్తీపై ప్రధాన కార్యదర్శికి లేఖ:** రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 'గ్రూప్స్' పోస్టులకు సంబంధించి మొత్తం ఖాళీలను గుర్తించి భర్తీకి ప్రకటన విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సత్యప్రకాష్ టక్కర్‌కు కృష్ణయ్య లేఖ రాశారు.